# కల్పన - 2095

-బిక్కునూరి రాజేశ్వర్

"సూర్యం!"

ఎవరో చప్పట్లు కొట్టి పిలిచేరు.

స్కూటర్ని రోడ్డువారగా ఆపి వెనక్కి తిరిగి చూశాను. నా చిన్ననాటి స్నేహితుడు శ్రీకాంత్ చిర్నవ్వుతో దగ్గరగా వచ్చి విష్ చేశాడు.

వాణ్ణి స్కూటర్ మీద ఎక్కించుకుని అపోలో రెస్టారెంట్‌కి బయలుదేరాను. హోటల్లో కాఫీ త్రాగుతూ అడిగేను.

"ఏరా! ఏం చేస్తున్నావు? ఏం పని మీద వచ్చావు?"

"ఇదిగో! ఇది ఎమ్మే డిగ్రీ. గత రెండు సంవత్సరాల నుండీ ఉద్యోగం వేటలో తిరిగి తిరిగి ఇప్పుడు రాజధాని నగరానికొచ్చాను." అన్నాడు శ్రీకాంత్.

"డిస్కవరీ ఆఫ్ రోబోట్ జపాన్‌లో వన్నియర్, కంప్యూటర్ సైన్స్ అమెరికాలో త్రీ ఇయర్స్ చదివి ఉద్యోగం దొరక్క ఒక ప్రైవేట్ విద్యాలయాన్ని నడుపుతున్నాను. నీకు ఉద్యోగం దొరికే వరకు మా విద్యాలయంలో ఉపాధ్యాయునిగా చేరరాదుట్రా!? తగిన జీతం ఇప్పిస్తా!" అన్నాను వాడితో.

ఎగిరి గంతేయక పోయినా చిరునవ్వుతో అంగీకరించాడు శ్రీకాంత్.

★ ★ ★

భారతీ విద్యాలయంలో ఉపాధ్యాయునిగా చేరిన



## పరిచయం




పేరు : బిక్కునూరి రాజేశ్వర్

స్వస్థలం : పాన్కల్, ఆదిలాబాద్ జిల్లా

అనుభవం : నా 'కల్పన'కు జీవంపోసిన అమృత్‌కిరణ్‌కు శుభాకాంక్షలతో...

అడ్రస్:

బిక్కునూరి రాజేశ్వర్

పాన్కల్-504 310

ఆదిలాబాదు - జిల్లా.

నాటి నుండి రోజులు బాగానే గడిచి పోతున్నాయి శ్రీకాంత్‌కి. కాకపోతే తన కొలీగ్ కల్పన తన అందచందాలతో ఉన్న మతిని పోగొడుతూంది.

ఎలాగయినా ఆమెను తన దానిగ చేసుకోవాలి. పెళ్ళంటూ చేసుకుంటే ఆమెనే చేసుకుతీరాలి. ఆమె విశాలమైన నేత్రాలు మత్తుగ గమ్మత్తుగా, చిలిపిగ కవ్విస్తున్నట్టుగా ఉంటాయి. సూదంటురాయి లాంటి ఆమె చూపు ఎదుటివారి హృదయాన్ని ఆకర్షించి వారి బీ.పి.ని ఇట్టే పెంచేస్తుంది.

శంఖంలాంటి మెడ, సన్నని ముక్కు, ఎత్తయిన గుండెలు, ఉందో మరి లేదో తెలియని కంది రీగ నడుము. పిరుదులను దాటే పొడవాటి వాల్జడ, హంసలకే నడక నేర్పే అందమైన నడక చూస్తూంటే ఎవరైనా ఇట్టే ఆకర్షితులవడం తప్పనిసరి. అలాంటిది శ్రీకాంత్ మతి చెదరడంలో ఆశ్చర్యం లేదు.

ఒకనాడు...

లీజర్ పీరియడ్...

స్టాఫ్ రూంలో...

"కల్పనా!"

"ఊఁ...!"

"నిన్ను చూస్తూంటే ఏమనిపిస్తోందో తెల్సా?"

"ఊఁ! ఏమనిపిస్తూంది!?"

"ఏమీ అనుకోనంటే... చెప్తా!"

"ఏమీ - అనుకోను, చెప్పండి!"

"నీ బుగ్గల్ని కొరుక్కుతినాలని పిస్తుంది...!"

"అంతేనా!!"

"ఐలవ్ యూ కల్పనా! నేను మిమ్మల్ని మనసారా ప్రేమిస్తున్నాను!" అన్నాడు శ్రీకాంత్ ఆమెని తదేకంగా చూస్తూ.

"ప్రేమిస్తున్నారా! ప్రేమంటే...?" అదోలా మొహం పెట్టి అంది కల్పన.

"అదే! లవ్!"

"లవ్ అంటే...?"

"అదేనండీ! ప్రేమ మీరు నన్ను ఇష్టపడితే మిమ్మల్ని పెళ్ళికూడా చేసుకోవాలనుకుంటున్నాను." అన్నాడు శ్రీకాంత్.

"పెళ్ళి... అంటే?" కళ్ళు రెప రెప లాడించింది.

"అదే... మారేజ్!" జుట్టు పీక్కున్నాడు.

"మారేజ్ అంటే...?"

"నా పిండాకూడు!"


"బాగుంటుందా?" - ఉడికింపు

"వేపుకు తింటే!" తాళలేక.

"ఎప్పుడు తినమంటారు?"

"మన పెళ్ళయ్యాక!"

"సరే! అందాక ఆగండీ!" కవ్వింపు




"హోమ్ వర్క్ ఎందుకు చేయలేదురా?"

"రాత్రంతా మాడాడీ తన వీపు గోకించుకున్నాడు సార్"

-కె.చిన్నన్న,
పోస్ట్ః చిన్నమెట్‌పల్లి
మంః కోరుట్ల
జిల్లాః కరీంనగర్-505453.

"ఆగలేను" అంటూ కల్పనను గాఢంగా కౌగిలించుకుని, ఆమెకు ఊపిరాడనీకుండా హత్తుకున్నాడు. రెండు ఎదలూ ఢీ కొన్నాయి. ఈ హఠాత్పరిణామానికి కల్పనకు వళ్ళు మండింది.

"మిస్టర్ శ్రీకాంత్!" కోపంతో అంది కల్పన గులాబీ రంగు అధరాల్ని కొంగుతో అద్దుకుంటూ.

"ఐయామ్ సారీ!"

"యూ ఆర్ టూ మచ్!"

"ఐయామ్ వెరీ వెరీ సారీ! మీ అందాన్ని చూసి ఉద్రేకం ఆపుకోలేక పోయాను. నేను మిమ్మల్ని ఎంతగా ప్రేమిస్తున్నానంటే మీరు లేనిదే నేను లేనని, మీరే నా ఊపిరనీ, మీరే నా సర్వం అనీ...! మీరు ఇష్టపడితే పెళ్ళి చేసుకోవాలనీ... ప్రాధేయపడుతూ అన్నాడు శ్రీకాంత్.

"సీ! మిస్టర్ శ్రీకాంత్! మీరు నన్ను ముద్దు పెట్టుకున్నంత మాత్రాన నేను మిమ్మల్ని కోపించడం లేదు. శపించడం అంతకంటే లేదు. అసహ్యించుకోడం అసలే లేదు. అలాని ప్రేమించడం లేదు, సో మీరు నన్ను పెళ్ళాడాలనుకుంటే... మన బాస్ మిస్టర్ సూర్యంగారిని అడగండి." అంది కల్పన నిదానంగా.

"నేను పెళ్ళాడేది మిమ్మల్ని, సూర్యాన్ని కాదు."

"నన్నే కావచ్చు. మన బాస్ ఇష్టమే నా ఇష్టం. ఆయనకు వ్యతిరేకంగా నేనేపని చేయలేదు, చేయను. చేయబోను, బాస్ ఇష్టపడితే... ఓకే!"

"సరే! బాస్‌నే అడుగుతా!"

★ ★ ★

"ఒరే, సూర్యం! నిన్నో మాట అడగాలనుకుంటున్నానా!" అన్నాడు శ్రీకాంత్ నాతో.

"నాకు తెల్సు!" అన్నాను తాపీగా.

"ఏం తెల్సు? సాయంత్రం మనం అలా జూ పార్క్‌కి వెళ్దామా! అని అడగాలనుకుంటున్నాను. ఈ విషయం నీకు తెల్సా?" అన్నాడు శ్రీకాంత్ మాట మార్చి.

"నాయకులు పార్టీ మార్చినట్టు నువ్వు అలా మాట మార్చేస్తే లాభం లేదురా! నువ్వు కల్పనను పెళ్ళాడాలనుకుంటున్నావు. కల్పన నా ఇష్టమే ఆమె ఇష్టంగా చెప్పింది. ఆ విషయమే అడగడానికొచ్చావు. అవునా!" అన్నాన్నేను.

శ్రీకాంత్‌కి గొంతు తడారింది. "ఈ విషయం నీకెలా తెల్సు?!" అన్నాడాశ్చర్యంగా.

"తెల్సు! అది అంతే...!"

"ఎలా? అని అడుగుతున్నాను!"

"ఈ విద్యాలయంలో జరిగే అన్ని విషయాలు నాకు తెలుసు. ఉపాధ్యాయుల ప్రవర్తన, విద్యార్థుల ప్రవర్తన, మీ లీజర్ పీరియడ్‌లో స్టాఫ్ రూంలోని టీచర్ల ఇచ్చట్లూ ముచ్చట్లూ అన్నీ తెలుసు. ఎప్పుడైనా మీ బిహేవియర్లో మార్పు అంటూ వస్తే, నా ఆఫీసు రూంలోని స్పెషల్ అలారం మ్రోగుతుంది. అప్పుడు ప్రక్కనే ఉన్న టీవీలో చూస్తుంటా...! ఇందాక కల్పనను ప్రక్కటెముకలు విరిగేట్టు కౌగిలించుకుని, ఊపిరాడ నీయకుండా ఆమె పెదాల్ని ముద్దు పెట్టుకున్న సీన్ కూడా చూశా...!" నేను చెప్తూంటే శ్రీకాంత్ ముఖంలో రంగులు మారసాగాయి. కాసేపటి దాకా నోట మాట రాలేదు.

"ఒరేయ్! సూర్యం! ఇవి చేతులు కావు. కాళ్ళు" అంటూ నా చేతుల్ని పట్టుకుని నలిపి "ప్లీజ్! కల్పనను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నా! కాదనకు" అన్నాడు శ్రీకాంత్ ప్రాధేయపడుతూ.

"అసంభవం!" అన్నాను గంభీరంగా.

నా కంఠతీవ్ర తను వాడు పక్కలో బాంబు పేలినంత భయపడ్డాడు. ఈ నిజాన్నిచెప్పక పోతే పిచ్చెక్కి పోతాడు. మళ్ళీ చెప్పేను.

"సీ! మిస్టర్ శ్రీకాంత్! నువ్వు కల్పనను ఎట్టి పరిస్థితుల్లోను పెళ్ళాడబోవడం లేదు. ఎందుకంటే ఈ కల్పన నా స్వకల్పన. మనం మనసున్న మనుషులం. ఆమె మనసులేని మనిషి. ఒక రకంగా చెప్పాలంటే ఆమె నా చేతిలో కీలుబొమ్మ. నీకు తెలియని రహస్యం చెబుతాను. గుండె ధైర్యం తెచ్చుకో. కల్పన నీవనుకుంటున్నట్టు మనిషికాదు. మనిషి రూపంలో నున్న మర మనిషి... రోబోట్!! ఆడపిల్ల పుట్టగానే పురిటిలోనే చంపేస్తున్న ఈ రోజులు, ఇలాగే కొనసాగితే, వచ్చే వందేళ్ళలో స్త్రీల శాతం తగ్గిపోయి పురుష పుంగవులు ఇలాంటి 'కల్పన' లనే కట్టుకోవాల్సొస్తుంది. ఆలోచించు... నువ్వు ప్రేమించే కల్పన గాకుండా,నిన్ను ప్రేమించే స్త్రీని పెళ్ళాడి కేవలం ఒక్కరికే జన్మనివ్వు. గుడ్...బై!"

శ్రీకాంత్‌కి తల గిర్రున తిరుగుతోంది.

బిక్కునూరి రాజేశ్వర్
(పోస్ట్) పొన్కల్ - 504 310
(వయా) మామడ,
ఆదిలాబాద్ జిల్లా.

★